# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

| సంచిక : 314 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 27 -12 -2024 | వెల : .రూ. 5.00 |
|---|---|---|---|---|---|



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
& **చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు


-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## సినిమా వాళ్ళను బెదరించే ప్రయత్నం

- సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,**
సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని అన్నారు. గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో ఓ సర్పంచి ఆత్మహత్య చేసుకుంటే.. అందుకు కారణమైన -మిగతా 2 లో




## మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

- బిజెపి గెలుపు వెనక సిఇసి ఉంది
- బెళగావి సదస్సులో రాహుల్ ఆరోపణలు

**బెంగళూరు,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బెళగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ మాట్లాడారు. ఓటర్ల జాబితాలో కుట్ర జరిగిందని ఆరోపించారు. -మిగతా 2 లో

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
# కన్నుమూత

- భారత ఆర్థిక వ్యవస్థ పునాదులు బలపరిచిన మహానేత
- పీవీ ఆశీస్సులతో ఆర్థిక విప్లవాన్ని చాటిన నేత
- దేశ చరిత్రలో చిరస్మరణీయ నాయకుడు మన్మోహన్ సింగ్
- ఆర్థిక సంక్షోభం నుంచి భారతాన్ని గట్టెక్కించిన నాయకుడు
- సుదీర్ఘ సేవలు అందించిన నిరాడంబర ప్రధాని
- ఒక యుగానికి ముగింపు: మన్మోహన్ సింగ్‌కు కన్నీటి వీడ్కోలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారతదేశ ఆర్థిక సంస్కరణల కార్డు, మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా ఢిల్లీ ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం మరింత క్షీణించడంతో తుదిశ్వాస విడిచారు. -మిగతా 8 లో



## చలితో ఉత్తరాది గజగజ

దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం

**న్యూఢిల్లీ,**
జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. -మిగతా 2 లో



# మనమంతా కలిసి పనిచేద్దాం రండి

- తెలంగాణ అభివృద్ధిలో మీరు భాగస్వాములు కండి
- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు -మిగతా 2 లో




## ఇండియా కూటమిలో భగ్గుమన్న విభేదాలు

ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

**న్యూఢిల్లీ, 26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు -మిగతా 2 లో

# నో బెన్‌ఫిట్ షోస్



- శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు
- నో..టిక్కెట్ రేట్స్ హైక్
- తేల్చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే

**హైదరాబాద్,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన మేరకు ఇకపై రిలీజయ్యే సినిమాలకు బెన్ఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు కూడా ఉండబోదని స్పష్టం చేశారు. తాను అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నానని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. దీంతో ఇకముందు తెలంగాణ సినిమాల విడుదల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా షోలు వేసి, అధిక డబ్బులు వసూలు చేసే ఆగత్యం ఉండదు. చిన్న థియేటర్లు ఇది లబ్ది చేకూర్చనుంది. సామాన్యుడికి కూడా సినిమా చూసే భాగ్యం కలుగనుంది. సంక్రాంతి సినిమాల నుంచే ఇది ప్రారంభం కానుంది.కమాండ్ కంట్రోల్ సెంటర్ లో -మిగతా 2 లో



## గ్రూప్-1 భర్తీకి తొలగిన అడ్డంకులు

గ్రూప్-1 భర్తీకి తొలగిన అడ్డంకులు
పిటిషన్‌లను కొట్టేసిన హైకోర్టు

**హైదరాబాద్**
గ్రూప్-1 పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ అయ్యింది. హైకోర్టులో దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువడింది. దీంతో దీనికి చెందిన అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో లీకేజీ కారణంగా రద్దు -మిగతా 2 లో

# మనమంతా కలసి పనిచేద్దాం రండి..

(మొదటి తరువాయి)

చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు. 'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్ని ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి.

# చలితో ఉత్తరాది గజగజ

(మొదటి తరువాయి)

దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది.

# సినిమా వాళ్లను బెదరించే ప్రయత్నం

(మొదటి తరువాయి)

సీఎం తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు? చట్టం అందరికీ సమానమన్న సీఎం.. వాళ్ల తమ్ముడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు. మృతిచెందిన రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం.

# మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

(మొదటి తరువాయి)

2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 72 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారని తెలిపారు. ఆ నియోజకవర్గాల్లో 102 స్థానాలను బీజేపీ గెలుచుకుందని వెల్లడించారు. ఓటర్ల జాబితాలో మార్పులు కారణంగానే బీజేపీ ఎన్ని స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఫలితాల వెనుక సీఈసీ పాత్ర అనుమానాస్పదంగా ఉందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ప్రతినిధి బృందం.. ఎన్నికల సంఘాన్ని కలిసి ఆందోళన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాలోని వ్యత్యాసాలను, ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరగడాన్ని ఎత్తి చూపించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత 47 లక్షల మంది ఓటర్లు కొత్తగా చేరారని చేపించింది. అయితే కాంగ్రెస్ ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. కేవలం 2 శాతం మందే కొత్తగా చేరారని తెలిపింది. కొత్త ఓటర్లంతా 18-19 వయసు వారని పేర్కొంది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ కేవలం 16 స్థానాలే గెలుచుకుంది.

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) (ఓజీనిపనీఠజీని ÷ూతినిణఠ) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో దిల్లీ ఎయిమ్స్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎయిమ్స్ వద్ద భద్రతను పెంచారు. ప్రస్తుతం మన్మోహన్ సింగ్‌ను అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.

# కాశ్మీర్ లేకుండా భారత చిత్రపటం

**-బెళగావి సదస్సులో కాంగ్రెస్ ఫ్లెక్సీ**
**-మండిపడ్డ బిజెపి నేతలు**

బెంగళూరు,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాంగ్రెస్ మరో వివాదంలో ఇరుక్కుంది. ఇప్పటికే పార్లమెంట్ సమావేశాల్లో జార్జ్ సోరోస్‌తో సంబంధాలు, రాహుల్ గాంధీ ఎంపీలను తోసివేయడం వంటి అంశాలపై బీజేపీ ఆ పార్టీని కార్నర్ చేసింది. తాజాగా కాంగ్రెస్ 'భారతదేశ మ్యాపు'ని వక్రీకరించడం వివాదాస్పదంగా మారింది. జమ్మూ కాశ్మీర్ లేకుండా భారతదేశ మ్యాపుని పోస్టర్లుగా వేయడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. కర్ణాటక బెళగావిలో కాంగ్రెస్ అత్యున్నత సమావేశం సీడబ్ల్యూసీ మీటింగ్ జరుగుతోంది. మహాత్మా గాంధీ ఏఐసీసీ సమావేశానికి అధ్యక్షత వహించి శతాబ్ది గడవడంతో కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. దీనికోసం కాంగ్రెస్ పోస్టర్లను, బ్యానర్లను ప్రదర్శించింది. వీటిలో జమ్మూ కాశ్మీర్ పూర్తిగా లేని భారతదేశ మ్యాపుని ఉంచారు. ఇప్పుడు ఇది వివాదంగా మారింది. బీజేపీ కర్ణాటక రాష్ట్ర విభాగం ఎక్స్ వేదికగా విమర్శలు చేసింది. 'కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగంగా చిత్రీకరించడం ద్వారా భారతదేశ సార్వభౌమాధికారాన్ని పూర్తిగా అగౌరవపరుస్తుంది' అని నిందించింది. ఇదంతా కేవలం తమ ఓటు బ్యాంకుని సంతోషపెట్టడానికే అని, ఇది సిగ్గుచేటని బీజేపీ పోస్ట్ చేసింది. బీజేపీ సీనియర్ నేత షెహజాద్ పూనావాలా ఈ వివాదంపై స్పందిస్తూ.. ఇది 'భారత్ టోడో, తుక్డే-తుక్డే' ఆలోచనల్ని నొక్కి చెబుతోందని అన్నారు.'రాహుల్ గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగం కావాలనుకునే ఇల్హాన్ ఒమర్‌తో సమావేశమవుతారు. సోనియా గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌కి ఇవ్వాలనే సంస్థకు సహ అధ్యక్షురాలు' అని పూనావాలా అన్నారు. పాక్ పాటలు పాడటం, పాకిస్తాన్‌కి జమ్మూ కాశ్మీర్‌ని అప్పగించడం కాంగ్రెస్ ఎజెండాగా ఉందని పూనావాలా దుయ్యబట్టారు. మరో బీజేపీ నేత అమిత్ మాల్వియా స్పందిస్తూ.. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల్లో భాగం, ఇది భారత ముస్లింలు పాకిస్తాన్‌కి మరింత విధేయులుగా ఉన్నారని సూచిస్తోందని, కాంగ్రెస్ కొత్త ముస్లింలీగ్ అని విమర్శించారు.

# నో బెనిఫిట్ షోస్

(మొదటి తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డితో సినీ నిర్మాతలు, దర్శకులు, ముఖ్యులతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు సమక్షలో జరిగిన ఈ సమావేశంలో సీఎం క్లారిటీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని చెబుతూనే.. ఇకపై బౌన్సర్ల విషయంలోనూ కఠినంగా ఉంటామని సీఎం తెలిపారు. సంధ్య థియేరట్ లో చోటు చేసుకున్న ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లే తమ ప్రబుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుందని చెప్పారు. ఇకప ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా, మహిళా భద్రతపై క్యాంపెయిన్ చేయాలని సూచించారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో వ్యవహరించాలని సూచించారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని సినీ పరిశ్రమ ప్రమోట్ చేయాలన్నారు. ముఖ్యమంత్రితో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన భేటీకి 50 మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. నిర్మాతల్లో అల్లు అరవింద్, సురేశ్ బాబు, కె ఎల్ నారాయణ, దామోదర్, బీవీఎస్ఎన్ ప్రసాద్, చినబాబు, దానయ్య, కిరణ్, రవి, స్రవంతి రవి కిషోర్, నాగబాబు, టీజీ విశ్వప్రసాద్, ప్రసన్న, యూవీ వంశీ, సుధాకర్ రెడ్డి, నాగవంశీ, సునీల్ - అనుపమ, గోపీ ఆచంట, సి.కల్యాణ్, రమేశ్ ప్రసాద్, భరత్ భూషణ్ ఉన్నారు. దర్శకుల్లో రాఘవేంద్రరావు, కొరటాల శివ, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్దండి, విజయేందప్రసాద్‌తోపాటు నటులు నాగార్జున, వెంకటేశ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడివి శేష్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ పోతినేని ఈ సమాశానికి హాజరయ్యారు.

# గ్రూప్-1 భర్తీకి తొలగిన అడ్డంకులు

(మొదటి తరువాయి)

కావడంతో ప్రభుత్వం గత ఫిబ్రవరిలో మరో నోటిఫికేషన్‌ను వెలువరించింది. ఈ మేరకు జీవో 29ని జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుదీర్ఘ వాదనల తర్వాత హైకోర్టు ఈ నెల 17 తీర్పును రిజర్వు చేసింది. గురువారం జస్టిస్ సుజరుపాల్, జస్టిస్ రాధారాణిలతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. గత ఫిబ్రవరిలో నోటిఫికేషన్ అయ్యాక వెంటనే పిటిషనర్లు కోర్టుకు ఎందుకు రాలేదని ప్రశ్నించింది. పిటిషన్లు వేయడంతో సుదీర్ఘ జాప్యం జరిగిందని చెప్పింది. దీనికి తగిన కారణాలు కూడా చెప్పలేదంది. సమాచార హక్కు చట్టం కింద జీవో 29 గురించి వివరాలను సేకరించే ప్రయత్నం పిటిషనర్లు చేయలేదని తప్పుపట్టింది. అందుకే పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు చెప్పింది. రిజర్వేషన్లకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ 2018లో జారీ చేసిన జీవో 10, 2019లో జారీ చేసిన జీవో 96తోపాటు ఈ ఏడాది జారీ చేసిన జీవో 29ను వ్యతిరేకిస్తూ నల్లగొండకు చెందిన అభ్యర్థులు, ఇతరులు వేసిన పిటిషన్లను కొట్టివేస్తూ డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. తొలి నోటిఫికేషన్ రూల్స్ ప్రకారం సమాంతర రిజర్వేషన్‌లు అమలు చేయాలని పిటిషనర్లు కోరారు. 1:50 నిష్పత్తిలో ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు పిలవాలన్నారు. 2022 నోటిఫికేషన్‌లో 503 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా, ప్రస్తుతం 563 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. రిజర్వేషన్ల కేటగిరీ అభ్యర్థులకు మంచి మార్కులు వస్తే అన్ రిజర్వుడు కేటగిరీగా పరిగణించడం వల్ల దివ్యాంగులకు, మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై ప్రభుత్వ ప్లీడర్ వాది స్తూ, నిబంధనలు సవరించడం వల్ల పిటిషనర్లకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. రిజర్వేషన్ కేటగిరీకి చెందిన వారికి మెరిట్ జాబితాలో ఎంపిక కాని పక్షంలో వారిని రిజర్వుడు కేటగిరీలో పరిగణనలోకి తీసుకుంటా మన్నారు.

# ఇండియాలో కూటమి భగ్గుమన్న విభేదాలు

(మొదటి తరువాయి)

మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు.

## తెలుగు పంచాంగం 27/12/2024,శుక్రవారం

**సమయ సమాచారం:**
**సూర్యోదయం:** ఉదయం 6:49
**సూర్యాస్తమయం:** సాయంత్రం 5:46
**తిథి:**
**కృష్ణ పక్ష ద్వాదశి:** డిసెంబర్ 27 తెల్లవారు జామున 12:44 నుండి డిసెంబర్ 28 రాత్రి 2:38 వరకు
**నక్షత్రం:**
**విశాఖ:** డిసెంబర్ 26 సాయంత్రం 6:09 నుండి డిసెంబర్ 27 రాత్రి 8:28 వరకు
**అనూరాధ:** డిసెంబర్ 27 రాత్రి 8:28 నుండి డిసెంబర్ 28 రాత్రి 10:30 వరకు
**శుభ సమయాలు:**
**అమృతకాలం:** ఉదయం 9:13 నుండి 11:01 వరకు
**బ్రహ్మ ముహూర్తం:** ఉదయం 5:12 నుండి 6:00 వరకు
**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 11:54 నుండి 12:38 వరకు
**అశుభ సమయాలు:**
**రాహు కాలం:** ఉదయం 10:50 నుండి 12:12 వరకు
**యమగండం:** మధ్యాహ్నం 3:01 నుండి 4:23 వరకు
**దుర్ముహూర్తం:**
ఉదయం 10:27 నుండి 11:11 వరకు
సాయంత్రం 3:34 నుండి 4:18 వరకు
**వర్జ్యం:** ఉదయం 7:25 నుండి 9:10 వరకు

# కేంద్రమంత్రి బండి సంజయ్ కి ఘన స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు

-నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ని ఆత్మీయముగా పలకరించిన కేంద్ర మంత్రి
-కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడు బండి సంజయ్
-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్ నగర్,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రభుత్వ అధికారిక కార్యక్రమము మక్తల్ లో పాల్గొనటానికి వెళుతున్న శ్రీ బండి సంజయ్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ని షాద్ నగర్ బై పాస్ లో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,అందే బాబయ్య,విష్ణువర్ధన్ రెడ్డి లు ఘనంగా స్వాగతించారు. వారితో పాటు భూపాల చారి, భూషణ్ పట్టణ అధ్యక్షులు, ప్యాట అశోక్, వంశీ కృష్ణ ,శేరీ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఇందులో భాగంగా బండి సంజయ్ శ్రీవర్ధన్ రెడ్డి కార్యకర్తలను ఆత్మీయముగా పలకరించారు. కార్యకర్త నాయకుడు ఐతే పార్టీకి కార్యకర్తలకు అండగా ఉంటాడని బండి సంజయ్ విషయములో అనేక సందర్భాలలో రుజువైనదీ అన్నారు . తెలంగాణ లో పార్టీ విస్తరణలో సంజయ్ పాత్ర చాల గొప్పదని ఎన్ని ఇబందులు ఎదురైన పోరాటం చెసిన పటిమ గల నాయకుడని అన్నారు. అన్ని పార్టీల కన్నా బీజేపీ చాలా భిన్నమైనదని, బండి సంజయ్ కుమార్ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగారని, ఇలాంటి నాయకులు నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం లో జె నర్సింహా, కుదుముల బాలరాజు, రమేష్,రంగన్న, బాల్ రెడ్డి , లక్ష్మీకాంత్ రెడ్డి , నర్సింహా యాదవ్ మరియు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా వృద్ధి చెందాలి

-లాల్ పహాడ్ చౌరస్తాలో రుచి బావర్చి రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జిల్లేడు చౌదరిగూడ మండలం లాల్ పహాడ్ చౌరస్తాలో గారెల రాజు, అశోక్, ప్రవీణ్ స్నేహితుల కలిసి నూతనంగా ఏర్పాటు రుచి బావర్చి రెస్టారెంట్ ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగేందుకు మిత్రులు కలిసి హెూటల్ బిజినెస్ ను ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. మానవుని ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా వంటకాలను వడ్డించాలని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, వినియోదారుల మెప్పును పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు హఫీజ్, పద్మా రెడ్డి, నాయకులు బంగారు రాములు, దేవేందర్ యాదవ్, సత్య ప్రమోద్ మాజీ సర్పంచులు అశోక్, బాబు రావు, జెట్ట కుమార్, బండి రాజు, చేగూర్ పీఏసీఎస్ చైర్మన్ అశోక్, నాయకులు జబ్బార్, జిల్లేడు వెంకటేష్, కొండి యాదయ్య, రామచంద్రయ్య, ధీమ గణేష్, నరేష్, సత్యం ముదిరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న రాజు గౌడ్ ను సన్మానించిన షాద్నగర్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు



**షాద్నగర్, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి సమస్యలకు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసినందుకు గాను తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధానిలో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా రాజు గౌడును ఈరోజు షాద్నగర్ పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో షాద్నగర్ మున్సిపల్ కౌన్సిలర్ నడికూడా యాదగిరి యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, చీపిరి రాజు యాదవ్, నర్సింలు యాదవ్, కృష్ణ యాదవ్, సురేష్, అశోక్ యాదవ్, మఠం శివ, కిట్టు, రహమత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఎంపీ వద్దిరాజు తీవ్ర సంతాపం...

**హైదరాబాద్, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆర్థికవేత్తగా, ఆర్బీఐ గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి ఆయన అందించిన సేవలు అందించలేనివని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. సింగ్ దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి అని, దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు మార్గనిర్దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని కష్టాల నుంచి కాపాడిన గొప్ప నాయకుడిని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని ఎంపీ వద్దిరాజు గుర్తు చేసుకుంటూ ఇది చిరస్మరణీయమన్నారు. సింగ్ మృతి దేశానికి తీరని లోటని, ఆయన కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ధ్యానంతో సకల సమస్యలకు పరిష్కారం





**కడ్తాల్, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ధ్యానంతో సకల సమస్యలకు పరిష్కారం. ప్రతి ఒక్కరూ శాఖాహార ప్రియులై ప్రతి రోజూ ధ్యానం చేయాలని ప్రపంచ ధ్యాన గురువు కీర్తిశేషులు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ కుమార్తె పరిణిత పత్రీ అన్నారు. కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామ సమీపంలో కైలాస పూరి మహేశ్వరం మహా పిరమిడ్ ప్రాంగణంలో ధ్యాన మహా యాగం మహెూత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో గురువారం ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించిన పాతకాల సంగీత ధ్యానంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా పత్రీజీ కూతురు పరిణిత పత్రీ మాట్లాడుతూ పత్రీజీ అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. సంసారంలోనే మనం జ్ఞానోదయం పొందుతారని, పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. సంసారం నుంచి ఆత్మజ్ఞానం వస్తుందని తెలియజేసారు, అహింసా పరమో ధర్మః అనేది బుద్దుడు ఇచ్చిన సూత్రమని అన్నింటికన్నా ఉన్నతమైన ధర్మం అహింసా ధర్మమని





తెలియజేసారు. అందరూ అహింసాతత్వంతో ఉండాలని, మనతో మనం కరుణతో ఉండాలని వివరించారు. అలాగే ఇతరులతో, మన కుటుంభసభ్యులతో కూడా అహింసాతత్వంతో ఉండాలని సూచించారు. పిరమిడ్ మాస్టరంటేనే ధ్యాని, శాకాహారి, అహింసా వాది అని తెలియజేసారు. అనంతరం కళాకారులు చేసిన నిత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు, ధ్యానులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, హనుమంత రాజు, నిర్మలా దేవి, సాంబశివరావు, శ్రీరామ్ గోపాల్, రాంబాబు, బాలకృష్ణ, లక్ష్మీ ,మాధవి, దామోదర్, సాగర్, మహేందర్ రెడ్డి , పిరమిడ్ మాస్టర్స్, పాల్గొన్నారు.

# మహామండలపూజలో పాల్గొన్న మాజీ ఎం.పి రావుల

-శరణగోశాలతో,అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన దేవాలయ ప్రాంగణం
- జాతర జనములో కలిసి తిరిగిన రావుల

**వనపర్తి,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
గురువారం శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా మండల పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఇట్టి పూజ కార్యక్రమంలో మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని పూజలునిర్వహించారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి కి ఆలయ కమిటీ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు అని గురుస్వామి నందిమల్ల అశోక్ తెలిపారు. అనంతరం ఉత్సవమూర్తికి రావుల.చంద్రశేఖర్ రెడ్డి అభిషేకాలునిర్వహించారు.స్వామి వారి చక్రస్నానం మరియు ఊరేగింపులో పాల్గొన్నారు. అన్నం



అయ్యప్పతో స్వామివారికి నైవేద్యం సమర్పించి స్వాములకు స్వయంగా భిక్ష వడ్డించారు. రావుల.చంద్రశేఖర్ రెడ్డి గురుస్వాములకు ,గానపరులకు, నాయిబ్రహ్మణులకు ఘనంగా అయన సన్మానం చేసారు. రావులచంద్రశేఖర్ రెడ్డి రాజానగరం జాతరలో కలియతిరుగుతూ తన వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలకు తినుబండారాలు ఇప్పించి తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ముత్తుకృష్ణ, నరేందర్, బీచుపల్లి యాదవ్, నందిమల్లఅశోక్ ,కాగితాలగిరి, వెంకటేష్ ,ప్రకాష్,బాలు నాయుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు నగేష్, గట్టు.వెంకన్న, బి.ఆర్.ఎస్ నాయకులు పి.రమేష్ గౌడ్, నంది మల్ల.శారద,నాగన్న యాదవ్, ఉంగ్లమ్మ. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి, పెబ్బేరు.రాజశేఖర్, జాత్రు నాయక్, యుగంధర్ రెడ్డి, యాదయ్య సాగర్, నాతమయ్య, ఎం.డి.గౌస్, వడ్డే.రమేష్,వహీద్, తోట.శ్రీను,ఆటో యూనియన్ నాయకులు యాదయ్య,తాతరాములు, అనిల్, జెంగిడివెంకటేష్ ,గుర్రంశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆవోపా హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏడవ వధూవరుల పరిచయ వేదిక అద్భుత విజయవంతం







హైదరాబాద్, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఆవోపా హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏడవ వధూవరుల పరిచయ వేదిక నిన్న హైటెక్స్‌లోని నోవాటెల్ హోటల్‌లో అతి ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పెళ్లీడు ఉన్న ఆర్యవైశ్య అమ్మాయిలు మరియు అబ్బాయిలు సుమారు 110 మంది పాల్గొని పరస్పర పరిచయాలు చేసుకున్నారు. వాతావరణం సంపూర్ణంగా పెళ్లి వేడుకగా మారింది. ఈ కార్యక్రమానికి దాదాపు 500 మంది హాజరయ్యారు. ఉదయం 9:30 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేదిక రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. ముఖ్య అతిథులుగా రమేష్ గెల్లి మరియు తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత హాజరై తమ స్ఫూర్తిదాయకమైన మాటలతో కార్యక్రమాన్ని మరింత ప్రోత్సహించారు. రమేష్ గెల్లి మాట్లాడుతూ, "జీవిత భాగస్వామి ఎంపికలో ఓపిక, సర్దుకుపోయే గుణం ముఖ్యమని" హితవు పలికారు. కల్వ సుజాత ఈ సందర్భంగా, "భాగస్వామి ఎంపిక ఈ రోజుల్లో ఎంత కష్టమైనదో," వివరించారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఆవోపా నిర్వాహకుల శ్రమను ప్రశంసించారు. సభాధ్యక్షులు నమశివాయ స్వాగత ఉపన్యాసంలో ఈ సంవత్సరంలో కొత్తగా ఒక మధ్యస్థ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కమిటీకి ఈ పరిచయ వేదిక సలహాదారులు కౌటికె విఠల్ చైర్మన్‌గా నియమించబడగా, ఐదుగురు సభ్యులు ఈ కమిటీలో ఉండబోతున్నారని వివరించారు. "ఈ కమిటీ ద్వారా సంబంధాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం తమ కర్తవ్యమని," వివరించారు. ప్రధాన కార్యదర్శి మడుపల్లి రవి గుప్తా మాట్లాడుతూ, "గత ఎనిమిదేళ్ల అనుభవంతో భవిష్యత్తులో ప్రతి సంవత్సరం 25 డిసెంబర్ రోజున ఇదే కార్యక్రమం నిర్వహించబోతున్నాం," అని తెలిపారు. ఉభయ రాష్ట్రాల వైశ్యులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. మధ్యస్థ కమిటీ చైర్మన్ కౌటికె విఠల్ మాట్లాడుతూ, తమ సభ్యులను పరిచయం చేస్తూ, "వారి సేవల ద్వారా సంబంధాలను సమన్వయం చేసేందుకు అందరి సహకారం కోరారు." ఈ సేవకు అవకాశం కల్పించిన ఆవోపా మేనేజ్మెంట్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ఆర్థిక సహకారం అందించిన బి.వి. మోహన్ రావు, విశిష్ట జువెలరీస్ గండె సుధాకర్, ఎర్రం బాలకృష్ణ, బండారు సుబ్బారావు, తాడేపల్లి రాజశేఖర్ (చెన్నై), పబ్బతి వెంకట రవికుమార్ వారికి సంస్థ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. కోషాధ్యక్షులు మాకం బద్రీనాథ్ వందన సమర్పణ ద్వారా కార్యక్రమానికి ముగింపు పలికారు.

# విజయ పాడి రైతులను ఆదుకోవాలని వినతి పత్రం



హైదరాబాద్, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

విజయ డైరీ పాడి రైతులకు పెండింగ్ లో ఉన్న పాల బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరుతూ, గురువారం తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, పలువురు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ, "గత కొన్ని నెలలుగా కడ్తాల్ పాల సితిలీకరణ కేంద్రం పరిధిలోగల విజయ డైరీ పాడి రైతులకు బిల్లులు చెల్లించడం లేదని, వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించి పాడి రైతులను ఆదుకోవాలి" అని కోరారు. "ప్రభుత్వ పరంగా సబ్సిడీపై పాడి రైతులకు అందుతున్న ఫీడ్ (దాన) అందే విధంగా చూడాలని" సూచించారు. 'ప్రభుత్వపరంగా పాడి రైతులకు అందే ప్రోత్సాహకాలు అన్నింటిని వారికి అందే విధంగా చూడాలి" అని అన్నారు. "కడ్తాల్ పాలసీతిలీకరణకు సంబంధించిన మిషనరీలు పాతబడ్డాయని, నూతనంగా అత్యాధునిక యంత్రాలను సమకూర్చి ఇక్కడి రైతులకు మేలు చేయాలని కోరారు." అదేవిధంగా "పాల బిల్లులను పెంచాలని" కూడా తెలిపారు. "కడ్తాల్ చిల్లింగ్ సెంటర్ చుట్టూ ప్రహరీని నిర్మించేందుకు అధికంగా నిధులు మంజూరు చేయాలి" అని గంప వెంకటేష్ గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుత్తా అమిత్ రెడ్డిని గంప వెంకటేష్ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, కడ్తాల్ చిల్లింగ్ సెంటర్ సొసైటీ సభ్యులు సింగల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్ లు శాలువలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిల్లింగ్ సెంటర్ మేనేజర్ రాధిక, యాట నర్సింహ, కడారి రామకృష్ణ, జహంగీర్ అలీ, లాయఖ్ అలీ, హనుమా నాయక్, గాదె రాములు, గురిగళ్ళ లక్ష్మయ్య, అలగమోని సత్యనారాయణ, బాచిరెడ్డి రవీందర్ రెడ్డి, సిద్ది గారి కుమార్, చేగూరు మహేష్, అలగమోని జగన్, బాచిరెడ్డి అశోక్ రెడ్డి, సిద్దిగారి బాలరాజ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బైరాపురం గ్రామంలో బూత్ కమిటీ అధ్యక్షుడిగా వెంకటయ్య



వెల్దండ, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండలం పరిధిలోని బైరాపురం గ్రామంలో బిజెపి కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ యన్నం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీ అధ్యక్షుడిగా వెంకటయ్యను గ్రామవాసులు, కార్యకర్తలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా, యన్నం శేఖర్ రెడ్డి వెంకటయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. వెంకటయ్య మాట్లాడుతూ, "పార్టీ నా మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్తలను కలుస్తూ, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను తయారు చేస్తాను. బిజెపి సత్తా ఏంటో చూపిస్తాను," అని వివరించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున చారి, శ్రీశైలం, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# ఆరెకటికల సమస్యలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన కళ్యాణ్ కార్



హైదరాబాద్, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఆరెకటిక సంఘము ఉపాధ్యక్షులు కళ్యాణ్ కార్ జాంగిర్, హైదరాబాదులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆరెకటికల సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా, కళ్యాణ్ కార్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రంలో ఆరెకటికలు 20 లక్షల జనాభా ఉన్నారు. వారు బీద జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. మండల నుండి ప్రభుత్వానికి వేలకోట్లు వెళ్తున్నా, ప్రభుత్వం నుండి తగు వసతులు ఆరెకటికల కోసం తీసుకోవడం లేదు," అని వాపోయారు. 'సత్వరమే ప్రతిపక్షం అంత కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఆరెకటికల కోసం 1000 కోట్లతో కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాల్సిందిగా," కవితకు విన్నవించారు.

# చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్







చౌదరిగూడ, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

చౌదరిగూడ మండల కేంద్రంలో 5వ సీజన్ చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ ముగింపు సందర్భంగా క్రీడాకారులకు బహుమతులు అందజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా, "గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలి. గెలిచిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో ముందుకు సాగాలి. ఓటమి చెందిన క్రీడాకారులు అధైర్యపడకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలి," అని క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే రోజుల్లో క్రికెట్‌ను ఒలింపిక్స్ క్రీడల్లో చేర్చే అవకాశం ఉంది. అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి," అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ ఇజాజ్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రబాబు, మాజీ సర్పంచులు బాలరాజు, సలీం, నర్సింలు, గోపాల్, నాయకులు, కార్యకర్తలు రవి, ప్రముఖ వ్యాపారవేత్త ఆకారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రుచి డైరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్, డిసెంబరు 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

షాద్ నగర్ పట్టణంలోని చటాన్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుచి డైరీ కేంద్రాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను యజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ కౌన్సిలర్, అగ్గనూర్ బస్వ , చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా రాయికోడ్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటన



నారాయణపేట, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ డీకే అరుణ,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో కలిసి పి.హెచ్.సి, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరును పరిశీలించి, బాలింత మహిళలకు పౌష్టికాహారం అందజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 3 జిల్లాలను, మరో 10 మండలాలను (అస్ప్రేషన్ బ్లాకులు) వెనుక బడిన ప్రాంతాలుగా కేంద్రం గుర్తించింది. తెలంగాణలో అస్పిరేషన్ డిస్ట్రిక్స్ లో క్షేత్రస్థాయి పరిశీలన బాధ్యతను కేంద్రం బండి సంజయ్ కు అప్పగించింది. ఈ సందర్భంగా, బండి సంజయ్ మాట్లాడుతూ, "కేంద్రం నిధులు దుర్వినియోగం కాకుండా క్షేత్ర స్థాయిలో ప్రజలకు, లబ్ధికారులకు ప్రతి రూపాయి చేర్చడం కోసమే ఈ పరిశీలన చేపట్టడం జరిగింది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ కౌన్సిలర్, అగ్గనూర్ బస్వం , చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే యుద్ధప్రతిపదికన పూర్తి చేయాలి



**అమనగల్లు, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక సర్వేను యుద్ధప్రతిపదికన పూర్తి చేయాలని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు విజయ్ రాథోడ్ సూచించారు. అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ లబ్దిదారుల సర్వే బుధవారం తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు సర్వేకు సహకరించాలని," కోరారు. "సర్వే బృందం ప్రతీ ఒక్కరికి ముందుగానే సమాచారం అందించాలని," అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, గ్రామస్తులు పవన్, సిద్ధు, కవిత, పాప, ప్రశాంత్, దేశ్య, తుల్చ తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన యువకుడి కోసం పోలీసుల దర్యాప్తు




**మాడుగుల, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దొడ్ల పహాడ్ గ్రామానికి చెందిన ఏదుల పెంటయ్య తన కొడుకు ఏదుల వెంకటేష్, వయసు 26 సంవత్సరాలు, వృత్తి టైల్స్ వర్క్, గత నెల 15న ఇంటి నుంచి వెళ్లిపోయిన తర్వాత తిరిగి రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పెంటయ్య ఫిర్యాదు ప్రకారం, ఆయన కొడుకు అప్పుడప్పుడు పనికి పోతూ ఎక్కువగా ఇంటి దగ్గరే ఉంటున్నాడు. ఈ అంశంపై వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఇదే క్రమంలో, 15.11.2024 ఉదయం కూడా ఇలా జరగడంతో, వెంకటేష్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆయన ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ లో ఉండడంతో, చుట్టుపక్కల మరియు బంధువుల దగ్గర అడిగినా ఎటువంటి సమాచారం లభించలేదు. తప్పిపోయిన వ్యక్తి వివరాలు: ఎత్తు: 5.6 అడుగులు రంగు: చామన చాయ ముఖం: కోల ముఖం ఆకుపచ్చ టీ-షర్టు, నలుపు ప్యాంటు ధరించాడు పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# అన్వర్ కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**కడ్తాల్, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో ఎండి అన్వర్ మృతి చెందడంతో, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సంతాపం వ్యక్తం చేశారు. అన్వర్ మృతి కడ్తాల్ ప్రజలకు తీరని లోటని దశరథ్ అన్నారు. అన్వర్ తో తనకున్న స్నేహ సంబంధాన్ని గుర్తు చేస్తూ, "చిన్ననాటి నుండి అన్వర్ తనతో రేషన్ డీలర్ నడిపేటప్పుడు తన సలహాలు, సూచనలు తీసుకొని నడిపించేవాడని," తెలిపారు. అన్వర్ లాంటి మిత్రుడి మృతి అనన్యసామాన్యం," అని తెలిపారు. అనంతరం, అన్వర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ పాండు, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, నాయకులు మంగళపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# అభిషేక సేవలో మాజీ మంత్రి



**వనపర్తి,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అయ్యప్పస్వామి మహా మండల పూజ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వామి వారినిదర్శించుకుని అభిషేక సేవలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరము స్వామి వారి అష్టాభీషేకాలలో పాల్గొని పూజలునిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి వెంట ముత్తు గురుస్వామి, నందిమల్లఅశోక్,ఆలయ అధ్యక్షులు నగేష్,గట్టు వెంకన్న,చిట్యాలరాము ,అఖిలెందర్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులను తెలుసుకో మోసాల పట్ల మేలుకో

-టెక్నాలజీ తో పాటు హైటెక్ మోసాలు కూడా పెరిగావి

-ప్రతి వ్యాపార స్థలాల దగ్గర వినియోగదారుల హక్కుల ప్రదర్శన బోర్డులను ఉంచాలి

-గంగవరం రామకృష్ణా రెడ్డి



**వనపర్తి,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
ప్రతి వినియోగదారుడు తాను నష్ట పోయాను అని భావిస్తే త్వరగా మేల్కొని వినియోగదారులకు వున్నా హక్కుల గురుంచి తెలుసుకొని పిర్యాదు చేయడముద్వారా నష్టపరిహారము పొందవచ్చు అని గంగవరము రామకృష్ణారెడ్డి బుధవారం జాతీయ వినియోగదరుల హక్కుల దినోత్సవం సందర్భంగా అయన ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన కొనుగోలుదారులహక్కులు,వారికి జరిగిన నష్టం, పిర్యాదుచేయు విధానము ,ప్రతివినియోగదారుడు, తెలుసుకొని ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మానవుల జీవన విధానంలో టెక్నాలజీ పెరిగిపోయింది పెరిగిన జ్ఞానము తో పాటు వ్యాపారస్తుల మోసాలు కూడా పెరిగిపోయాయని, నిత్యవసర వస్తువుల నుంచి, విలాస వస్తువుల వరకు అన్నింటిలోను వ్యవసాయ ఉత్పత్తులు హొటల్లు,రవాణా,వ్యాపారాలు బ్యాంకులు హాస్పిటల్లో,విద్యా వ్యవస్థలు, అన్నింటిలో వినియోగదారులకు మోసం జరుగుతుందని అందరికీ తెలిసిన ఎలా ఫిర్యాదు చేయాలి ఫిర్యాదు చేసిన మేలు జరుగుతుందా లేదా అనే సందేహంతో ఎవరు పెద్దగా దృష్టి పెట్టడం లేదని నలుగురిలో నారాయణ అందట్లో గోవిందా అన్నట్లుగా వినియోగదారులు నష్టపోతున్నారని,అయన అన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలోవినియోగదారుల ఫిర్యాది కేంద్రాలు ఉన్నప్పటికీ అవి ఉన్నట్లుగాని,పనిచేస్తున్నట్లుగాని సాధారణ ప్రజలకు తెలియదు, వినియోదారులు కొనుగోలు చేసిన వస్తువుల వలన నాష్టపోయినట్లు భావిస్తే ఒక తెల్ల కాగితం పైన వివరాలను సమర్పించి ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన 48 గంటలలో విచారణ చేపట్టి వారికి న్యాయం చేసే చట్టాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఆన్లైన్ ద్వారా కూడా వినియోగదారులు ఫిర్యాదు చేసుకోవచ్చు కానీ వినియోగదారుడు ఏ వస్తువును కొనుగోలు చేసిన వ్యాపారస్తుల నుంచి క్వాలిటీ రసీదు పొందాలని వాటిపైన సంతకాలు స్టాంపులు సరి అయిన తేదీలను ఉండే విధంగా చూసుకోవాలని ఆయన తెలియజేస్తూ ప్రభుత్వము, స్వచ్ఛంద సంస్థలు వీటి పైన ప్రజలకు అవగాహన కలిగించాలని, వ్యాపార సంస్థల దగ్గర షాపింగ్ మాల్స్ దగ్గర వినియోగదారుల హక్కులకు సంబంధించిన వివరాలను డిస్ప్లేలో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అవగాహన కలిగించాలని, వ్యాపార సంస్థల దగ్గర షాపింగ్ మాల్స్ దగ్గర వినియోగదారుల హక్కులకు సంబంధించిన వివరాలను డిస్ప్లేలో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐ ది కీలక పాత్ర

-జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ రాములు




**వనపర్తి,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐ కీలక భూమిక పోషించిందని, పుట్టి 100వ ఏడాదిలో అడుగుపెట్టిన నేపథ్యంలో చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి పట్టణం సిపిఐ కార్యాలయంలో సిపిఐ 100వ ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆఫీసు వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లాకార్యవర్గ సభ్యులు శ్రీరామ్, గోపాలకృష్ణ, శ్రీహరి మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని పిలుపునిచ్చింది సిపిఐ మాత్రమేనన్నారు. సిపిఐ ని లేకుండాచేయాలని సిపిఐ పై మూడు కుట్ర కేసులు పెట్టారని, వాటిని ఛేదించుకొని ప్రజల పక్షాన అలుపెరుగని ఉద్యమాలు నడిపిందన్నారు. కార్మికులు కర్షకులు బడుగు బలహీన మైనార్టీ వర్గాల హక్కుల కోసం ఉద్యమాలు నడిపిందన్నారు. దేశంలో సిపిఐ పాల్గొనని ఉద్యమాలు లేవన్నారు. తెలంగాణ ప్రాంతంలో సిపిఐ సాగించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖిత దిగిందన్నారు. నిజాం సర్కార్ మెడలు వంచేందుకు భూమికోసం, భుక్తి కోసం, వెట్టి నుంచి ప్రజల విముక్తి కోసం పోరాటం నడిపిందన్నారు. పేదలకు పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. ఈ ఉద్యమంలో4500 మంది సిపిఐ నేతలు, కార్యకర్తలు అమరులయ్యారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ మడమ తిప్పని పోరాటం చేసిందని, ప్రత్యేక రాష్ట్రం కావాలని జాతీయ పార్టీ తీర్మానం చేసిందన్నారు. సిపిఐ ఆవిర్భవించి డిసెంబర్ 26 కు 100 వ ఏడులోకి అడుగుపెట్టిందన్నారు. వనపర్తిజిల్లాలో పార్టీ ఉన్న, లేని గ్రామాల్లో సిపిఐ పోరాటాల చరిత్రను వచ్చేడిసెంబర్ 26 వరకు ఏడాది పాటు విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ పిలుపునిచ్చిందన్నారు. నల్లగొండలోఈ డిసెంబర్ 30వ తేదీన 100వ సంవత్సరం సందర్భంగా భారీ బహిరంగ సభ జరుగుతుందని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, చంద్రయ్య, రవీందర్, గోపాలకృష్ణ, శ్రీహరి, ఎత్తం మహేష్, శివ, భూమిక శిరీష చిన్న కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా నాగిళ్ల జగన్



**హైదరాబాద్, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా ఆమనగలకు చెందిన నాగిళ్ల జగన్ నియమితులయ్యారు. గురువారం నగరంలోని బాబు జగజీవన్ రావు కొత్తపేట నందు బీసీ కులాల ఐక్యవేదిక నూతన రాష్ట్ర గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా, జగన్ ను రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా ఎంపిక చేసి బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పెద్దవూర బ్రహ్మయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. తనను రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు పెద్దవూర బ్రహ్మయ్య, పగడాల ఎల్లయ్యకు జగన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పగడాల ఎల్లయ్య, శ్రీను, కుంచాల బ్రహ్మయ్య, శంకర్, ఆమనగంటి లక్ష్మణ్, గుండ్రానరం చంద్రశేఖర్, లింగన్న, స్వామి, రాజేందర్, శ్రీనివాస్, నవీన్, ఉపేందర్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో రాణించాలి

- కండె సాయి



**ఆమనగల్లు, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యువత స్వయం ఉపాధిలో రాణించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కండె సాయి కోరారు. స్వయం ఉపాధితో పట్టణానికి చెందిన వెంకటేష్ గౌడ్ ఏర్పాటు చేసిన టేస్టీ హ్యేరీ పూరి ఫ్రాంచెస్ (పానీపూరి చాట్ బండార్) షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా, నిర్వాహకులు వెంకటేష్ గౌడ్ ను అభినందించారు. అనంతరం కండె సాయి మాట్లాడుతూ, "ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలయాపన చేయకుండా అందివచ్చిన ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి," అని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్ల జగన్, తిరుపతయ్య, ముద్ద సాలయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తో సమావేశమైన ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ కోవ లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ కోవ లక్ష్మణ్ లు ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ ను గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో రెండు రోజుల పర్యటన గాను ఉప రాష్ట్రపతి బుధవారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్న విషయం తెలిసిందే.మెదక్ జిల్లా కౌడిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం రైతు సదస్సులో పాల్గొన్న తర్వాత సాయంత్రం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులోని కన్హావనానికి చేరుకున్నారు. ఉప రాష్ట్రపతి బుధవారం రాత్రి శాంతివనంలో బస చేశారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు, లక్ష్మణ్‌లు సన్నిహిత మిత్రుడు మరికల్ పోత సుధీర్ కుమార్ తదితర ప్రముఖులతో పాటు ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతితో వారు సుమారు అరగంట పాటు సమావేశమై సమకాలిన దేశ కాల పరిస్థితుల గురించి చర్చించారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తో పాటు ఆయన ధర్మపత్ని సుధేష్ ధనఖర్ కూడా ఉన్నారు. ఉప రాష్ట్రపతిని కలిసేందుకు విచ్చేసిన ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు, లక్ష్మణ్ లకు హార్ట్‌ఫుల్ నెస్ మెడిటేషన్ గ్లోబల్ హెడ్ కమలేష్ జీ పటేల్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఆలింగనం తీసుకున్నారు. ఈ సమావేశంలో మరికల్ పోత సుధీర్ కుమార్, రిషబ్ కోఠారి, మధుసూదన్ రెడ్డి తదితర ప్రముఖులు ఉన్నారు. అటుతర్వాత మధుసూదన్ రెడ్డి ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు, లక్ష్మణ్, సుధీర్ కుమార్ లను వెంటబెట్టుకుని శాంతివనం అభివృద్ధి, అందులో ఉన్న వివిధ విభాగాలు,నెలకొన్న సౌకర్యాలను దగ్గరుండి చూపించారు.

# కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి





## - టీపీటీఎఫ్ డిమాండ్



హైదరాబాద్, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు (సీఆర్టీ) తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10నుండి సమ్మె నిర్వహిస్తున్నారు. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ అనిల్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ ధర్నా శిబిరంలో, "సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీం కోర్టు తీర్పు కూడా అమలు చేయడం లేదు" అని విమర్శించారు. "కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి. ఉద్యోగ భద్రతతో కూడిన పే-స్కేల్ ఇవ్వాలి. ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి. రీ-ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలి. ఉద్యోగంలో ఉండి మరణించిన వారికి 20 లక్షల ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలి. ఉద్యోగ విరమణ సందర్భంలో 25 లక్షల బెనిఫిట్స్ ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, "రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుపోవాలని, కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు ఆజ్ఞాపించాలని" సూచించారు. ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం, "75 సంవత్సరాల తర్వాత కూడా ఉపాధ్యాయుల విషయంలో కాంట్రాక్టు పద్ధతి ఉండటం దుర్మార్గమైన విధానమని" ప్రభుత్వాలను విమర్శించారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ కె లక్ష్మీనారాయణ, "విద్యారంగానికి 15% బడ్జెట్ కేటాయిస్తేనే ఎస్.ఎస్.ఎ. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని" ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి. మహేందర్ రెడ్డి, పి. నారాయణమ్మ, లక్ష్మయ్య యాదవ్, ఆత్రం భుజంగరావు, ఆర్. రమేష్, యస్. విజయ్, బోగ రమేశ్, డి. రాజయ్య, ఫెడరేషన్ సీనియర్ నాయకులు టి. హనుమాండ్లు, యస్. రాజేందర్, సిహెచ్. రాములు, ఎ. రాంచంద్రం, సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘ నాయకులు బిందు, స్వప్న, దుర్గం శ్రీనివాస్, మొగిలిచర్ల శ్రీనివాస్, కనుకుల రమేష్, ఫాతిమా, అనిల్, నిర్మల, స్వరూపారాణి, సునీత తదితరులు పాల్గొన్నారు. జిల్లాల నుండి టీపీటీఎఫ్ శ్రేణులు, ఎస్. ఎస్. ఎ. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్లవర్ అనుకుంటిరా?



హైదరాబాద్,డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
హైదరాబాద్ సంధ్యా థియే టర్ తొక్కిసలాట ఘటన రోజు రోజుకీ సీరియస్ అవుతోంది. ఓ మహిళ మృతికి, ఆమె కుమారుడు ఆస్పత్రిలో చేరడానికి కారణమైన తొక్కిసలాట ఘటనను రేవంత్ సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. ఈ విషయంలో అల్లు అర్జున్‌తో పాటు టాలీ వుడ్ పెద్దలు వ్యవహరిం చిన తీరును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా తప్పుపడుతోంది. అల్లు అర్జున్ అరెస్టయి జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు రాగానే సినీ ప్రముఖులంతా ఆయన ఇంటికి క్యూ కట్టారు. టాలీవుడ్ మొత్తం అల్లు అర్జున్ వెంట ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఇంత సీరియస్‌గా తీసుకుంటుం దని ఎవ్వరూ ఊహించ లేదు. సీఎం రేవంత్ రెడ్డి,అసెంబ్లీ సాక్షిగా ఫైర్ అవుతారని అల్లు అర్జున్ సహా టాలీ వుడ్ పెద్దలెవ్వరూ ఎక్స్‌పెక్ట్ చేయలేదట. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే అల్లు అర్జున్ గురించి మాట్లాడుతూనే సీఎం మొత్తం టాలీవుడ్‌ని తప్పుపట్టారు. ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్న శ్రీతేజ్ ను పరామర్శించ కుండా.. ఒక్కరోజు జైలుకి వెళ్లి వచ్చిన అల్లు అర్జున్ ఇంటికి వెళ్లి పరామర్శిస్తా రా? అంటూ ఫైర్ అయ్యారు. సమాజానికి మీరేం సందేశం ఇస్తున్నారని అసెంబ్లీ వేదిక గా టాలీవుడ్‌ని నిలదీశారు. బెయిల్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేస్తారనే గాసిప్.అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి,తనపై ఫైర్ అయితే అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి మరీ వైల్డ్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి పేరు ప్రస్తావించకుండానే తనపై ఆరోపణలన్నింటినీ తీవ్రంగా ఖండించారు. అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి,సర్కార్ వెంటనే రియాక్షన్ చూపించింది. అల్లు అర్జున్ ను చిక్కడపల్లి పీఎస్‌కు పిలిచి పోలీసులు ప్రశ్నలు సంధించారు. విచా రణ ఇంతటితో ఆయిపో లేదు.. మళ్లీ విచారణకు పిలిచే అవకాశముందనే పోలీసుల వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. అవసరమైతే సంధ్య థియే టర్‌లో సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే ఆలోచనలో కూడా పోలీసులు ఉన్నారట. మరోవైపు అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ రద్దు చేయాలంటూ హైకోర్టు డివి జన్ బెంచ్‌లో పోలీసులు పిటిషన్ దాఖలు చేస్తారనే గాసిప్ కూడా వినిపిస్తోంది. తెలంగాణలోని వివిధ చిత్ర పరిశ్రమల సమస్యలను పరిష్కరించేందుకు టాలీవుడ్ ప్రతి నిధులు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోభేటీ అయ్యారు. చిత్ర పరిశ్రమకు సహకరించాలని ఈరోజు కోరడం జరిగింది, మరోవైపు సంధ్య థియే టర్ ఎపిసోడ్‌లో ప్రతిపక్షాలన్నీ అల్లు అర్జున్‌కు మద్దతు ఇస్తున్నాయి. ఈవ్యవ హారంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పు బడుతున్నాయి. ఇటు కాంగ్రెస్ మంత్రులు, నేతలు కూడా అదే స్థాయిలో రియాక్ట్ అవుతున్నారు. మొత్తానికి ఈ వ్యవహారం ఇప్పుడు సంధ్యా థియేటర్ నుంచి పొలిటికల్ ఫైర్‌గా టర్న్ తీసుకుంది.ఈ పరిణా మాలన్నింటిని గమనిస్తున్న జనాలు..సీఎం రేవంత్ రెడ్డి,ఫ్లవర్ అనుకుంటి రా ఫైర్ అని చర్చించుకుంటు న్నారు.

# అటకెక్కిన ఆరు గ్యారంటీలు : కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 26
ఆరు గ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను కూడా అటకెక్కించారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# దళిత జాతి ముద్దుబిడ్డ జెబి రాజు కు పుట్టిన రోజు శుభకాంక్షలు...





హైదరాబాద్, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రవీంద్రభారతిలో 85 సంవత్సరాల అమృత్యోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. గీతా రెడ్డి, వెంకటస్వామి వివేక్, ఎన్ టి పి సి డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, సాంస్కృతిక శాఖ చైర్మన్ గద్దర్ వెన్నెల, డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య పిఎల్ ఫౌండేషన్ నిర్వహించారు.

# నౌ..కాకినాడ! నౌక నిర్మాణ కేంద్రంగా కొత్త ఒరవడి



కాకినాడ, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నౌ..కాకినాడ.. ఈ టైమ్ కాకినాడది.. అవును, నిజమే. ఎందుకంటే షిప్ తయారీ కేంద్రంగా మారనుంది. ఆ కేంద్రం అంటే మాటలా.. మన రాష్ట్రంలో ప్రస్తుతం ఒక్క విశాఖలో మాత్రమే ఉంది. ఇప్పుడు కాకినాడలోనూ అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మారిటైం బోర్డు పాలసీలో నౌకల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మారిటైం పాలసీతో ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మారిటైం బోర్డు పాలసీ కింద నౌకా నిర్మాణ క్లస్టర్ల ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో, కాకినాడలో వీటి తయారీ భవిష్యత్తులో భారీగా పుంజుకోబోతోంది. రూ.300 కోట్లతో చిన్న, మధ్యతరహా నౌకల నిర్మాణానికి వీలుగా షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. తయారీ కేంద్రం రూపకల్పన ఈ నేపథ్యంలో, మున్ముందు కాకినాడలో చిన్న, మధ్యతరహా నౌకలు, బార్జీలు, టగ్‌ల తయారీకి ఊతం లభించనుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మారిటైం పాలసీ కింద నౌకల తయారీ క్లస్టర్లకు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించడం, అటు మారిటైం బోర్డు కార్యాలయం సైతం ఇక్కడే ఉండడంతో కాకినాడ దశ తిరగనుంది.

# వెల్దండలో అయ్యప్ప భక్తుల పటం పూజ




వెల్దండ, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వెల్దండ మండలంలో ఈరోజు సాయంకాలం సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ నివాసంలో పటం పూజ, అల్పాహార పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది అయ్యప్ప భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులు శివనామస్మరణం జపిస్తూ, ప్రతి ఏడాది కార్తీక మాసంలో అయ్యప్ప మాలలు ధరించి 41 రోజులు దీక్షను ప్రారంభిస్తారు. అయ్యప్ప భక్తులు ఉదయాన్నే లేచి శీతల స్నానం చేసి, భూతలశయనం పాటిస్తూ కఠిన నియమాలతో అయ్యప్ప స్వామిని ఆరాధిస్తారు. అయ్యప్ప పూజ విశిష్టత అయ్యప్ప స్వామి హిందూ దేవతల్లో ఒకరు. అయ్యప్పను హరిహర సుతుండని, ధర్మశాస్త్రం మణికంఠుడని పిలుస్తుంటారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, "అయ్యప్ప పూజ విశిష్టతతో కూడుకున్నది," అని వివరించారు.

# బాబా గ్రాండ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్,26 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
షాద్ నగర్ బైపాస్ లోని రాయికల్ చౌరస్తా లో బాబా గ్రాండ్ రెస్టారెంట్ ను గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, రఘు నాయక్, కొంకల్ల చెన్నయ్య, పురుషోత్తం రెడ్డి, రాయికల్ శ్రీనివాస్ , బస్వం అప్ప, ముబారక్ అలీ ఖాన్, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం



కల్వకుర్తి, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. "మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నా," అని ఆయన అన్నారు. "డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని," కొనియాడారు. "తన సానుకూల ఆలోచనలతో, ఆర్థిక సంస్కరణలతో భారత దేశాన్ని ప్రపంచ పటంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ గారి పాత్ర అనన్యమని," అభిప్రాయపడ్డారు. "ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నా," అని పేర్కొన్నారు.

# అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి పాలన

రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి భంగం : హరీశ్‌రావు



హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
సీఎంగా రేవంత్‌రెడ్డి అయిన తరువాత నుంచి అక్రమ అరెస్టులు పెరిగాయని, అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా? అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు అంటూ విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. సెలవు రోజుల్లో కావాలని బీఆర్‌ఎస్ నేతలను అరెస్ట్ చేస్తూ సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. హోం మంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫలమైన రేవంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి పెట్టారన్నారు. ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వారు మేము కాదని గుర్తుంచుకోండి. తెలంగాణ సమాజమే మీకు తగిన బుద్ధి చెబుతుందని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

# తెలంగాణ సినీరంగం పట్ల సామాజిక కార్యకర్త నరేష్ దండు సంచలన వ్యాఖ్యలు

-తెలంగాణ ప్రతిభకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి



నరేష్ దండు

హైదరాబాద్, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ సినీ రంగంలో జరుగుతున్న అన్యాయాలను, తెలుగు చిత్ర పరిశ్రమలో ఆంధ్ర నటుల పెత్తానాన్ని, మరియు తెలంగాణ ప్రతిభను నిర్లక్ష్యం చేస్తున్న విషయాలను సామాజిక కార్యకర్త నరేష్ దండు తీవ్ర వ్యాఖ్యలతో ఎత్తిచూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణ చర్య తీసుకొని సాధారణ ప్రజలకు, తెలంగాణకు చెందిన నటులకు మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఇది ఎంతవరకు భరించాలి?**

తెలుగు సినీరంగంలో బెనిఫిట్ షోలు మరియు ప్రీమియర్ షోలు పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడీపై నరేష్ తీవ్రంగా విమర్శించారు. "ప్రస్తుతం కొందరు వ్యక్తులు మాత్రమే లాభం పొందేందుకు ఈ షోలను అనుమతించడం ప్రభుత్వానికి ఎలా సమర్థించబడుతుంది?" అని ప్రశ్నించారు. సామాన్యులకు సినిమాను దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆయన మండి పడ్డారు. "వేల కోట్ల బడ్జెట్ తో సినిమాలు తియ్యమని ప్రజలు అడిగారా?" అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

నటుల భారీ పారితోషికాలపై ఆయన ఎక్కుపెట్టారు. "ఒక్క చిత్రానికి ఒక హీరో ?300 కోట్లు తీసుకుంటాడు. రాష్ట్రం వరదలు, రైతుల ఆత్మహత్యలు వంటి సమస్యలతో తడబడుతుంటే, తెలంగాణలో మన వనరులను ఆస్వాదించే వీరు రాష్ట్రానికి ఏం చేస్తున్నారు?" అని నిలదీశారు.

**పుష్ప 2 విషాదం: జవాబుదారీతనానికి డిమాండ్**

పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా తీవ్రంగా గాయపడిన శ్రీ తేజ్ సంఘటనపై ఆయన మాట్లాడుతూ, "మొదట బాధిత కుటుంబానికి ?25 లక్షల పరిహారం ప్రకటించినా, పెద్ద ఎత్తున వచ్చిన విమర్శల తరువాత అల్లు అర్జున్ ?1 కోట్లకు పెంచారు. ఇది మానవత్వం కాదు, ఇది తప్పు సరిదిద్దుకునే ప్రయత్నం. ఈ సంఘటన నిరూపించేది సామాన్యుల ప్రాణాలకు డబ్బుతో వెలకడతరు అని," అన్నారు నరేష్. "రెండు కోట్ల రూపాయలతో సంఘటనను మరిపించే ప్రయత్నమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో దిల్ రాజు నేతృత్వంలోని సినీతారల భేటీ," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

"పుష్ప 2 సినిమా ద్వారా వచ్చిన పూర్తి ఆదాయాన్ని మృతురాలి కుటుంబానికి ఇవ్వాలి," అని ఆయన డిమాండ్ చేశారు. "సినీ తారల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన సామాన్యుల విషయంలో డబ్బుతో తొక్కిపెట్టాలని ప్రయత్నిస్తే తెలంగాణ సమాజం తీవ్రంగా తిరగబడుతుంది," అని ఆయన హెచ్చరించారు.

**తెలంగాణ ప్రతిభకు న్యాయం ఎప్పటి వరకు వాయిదా?**

తెలంగాణ ఆవిర్భావానికి దశాబ్దం పూర్తయినప్పటికీ, తెలుగు చిత్ర పరిశ్రమలో ఆంధ్ర నటులు, కొన్ని కుటుంబాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగించడం తెలంగాణ ప్రతిభను నెరగకుండా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. "తెలంగాణ నటులకు అవకాశాలు ఎప్పుడు వస్తాయి? తెలంగాణ వనరుల మీద ఆధారపడే ఈ పరిశ్రమలో మన ప్రతిభకు స్థానం కల్పించకపోవడం ఎంత వరకు న్యాయం?" అని ప్రశ్నించారు.

**సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి**

తన వ్యాఖ్యల చివరలో నరేష్, సీఎం రేవంత్ రెడ్డిని పరిశ్రమలో జరుగుతున్న అన్యాయాలను ఆపటానికి మరియు తెలంగాణ ప్రతిభకు మద్దతుగా నిలవటానికి విజ్ఞప్తి చేశారు. "సార్, తెలంగాణ ప్రజలు మీపై నమ్మకంతో ఉన్నారు. కానీ బెనిఫిట్ షోలు, ప్రీమియర్ షోలు పేరుతో ప్రజలపై భారం వేయడం, నటుల పట్ల అధిక పారితోషికాలు ఇవ్వడం, మరియు కార్మికుల హక్కులను విస్మరించడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. తెలంగాణ ప్రతిభకు సరైన ప్రాధాన్యం కల్పించడం అవసరం," అన్నారు.

**నరేష్ దండు డిమాండ్లు:**

బెనిఫిట్ షోలు మరియు ప్రీమియర్ షోలు పూర్తిగా రద్దు చేయాలి.

పరిశ్రమలో స్థానిక ప్రతిభకు ప్రాధాన్యత ఇచ్చే విధానాలు అమలు చేయాలి.

టెక్నీషియన్లకు మరియు కార్మికులకు సరైన పారితోషికాలు, భద్రతా విధానాలు కల్పించాలి.

నటుల భారీ పారితోషికాలను నియంత్రించేందుకు విధానాలు తీసుకురావాలి.

"ఇది కేవలం సినిమాల గురించి కాదు. ఇది తెలంగాణ గౌరవం, మన సంప్రదాయం, మరియు మన సంస్కృతి గురించి," అన్నారు నరేష్, తన పోరాటాన్ని కొనసాగిస్తానని హామీ ఇస్తూ.

నరేష్ దండు చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు, తెలంగాణ సినీరంగం, మరియు ఆర్థిక న్యాయం పట్ల ప్రజల్లో పెద్ద చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ రెడ్డి ఈ డిమాండ్లకు ఎలా స్పందిస్తారు అనేది వేచి చూడాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా బెనిఫిట్ షోలు ప్రీమియర్ షో లపై ముఖ్యమంత్రి యూటర్న్ తీసుకుంటే ప్రజలు ముఖ్యమంత్రిని నమ్మే పరిస్థితి ఉండదు.

# కామారెడ్డి జిల్లాలో కలకలం

ముగ్గురు పోలీస్ సిబ్బంది అనుమానాస్పద మృతి
చెరువులో మృదేహాల గుర్తింపు..ముమ్మర దర్యాప్తు



కామారెడ్డి,డిసెంబర్26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ముగ్గురు సిబ్బంది అదృశ్యం కాగా ఇద్దరు చెరువులో విగతజీవులుగా కనిపించారు. ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత ఎస్సై మృతదేహం లభ్యమైంది. గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి.? అసలేం జరిగింది.? అనే దానిపై ఆరా తీస్తున్నారు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్చాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు. అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్చాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

# కొచ్చిలో కుప్పకూలిన నేవీ హెలీకాప్టర్

కొచ్చి,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారత నావికాదళానికి చెందిన శిక్షణ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో నేవీ అధికారి ఒకరు దుర్మరణం పాలైనట్టుగా తెలిసింది.. కేరళలోని కొచ్చిలో ఈ హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఇండియన్ నేవికి చెందిన చేతక్ హెలికాప్టర్ కొచ్చిలోని నావికాదళ వైమానిక కేంద్రం ఐఎన్ఎస్ గరుడ రన్ వే పై కుప్పకూలింది. జరిగిన ఘటనలో పైలట్ సహా మరో ఇద్దరికి గాయపడ్డారని తెలిసింది. చాపర్ రోటర్ బ్లేడ్లు తగలడంతో రన్‌వేపై ఉన్న నౌకాదళ అధికారి ఒకరు మృతి చెందినట్లుగా సమాచారం. హెలికాప్టర్‌లో ఉన్న గాయపడ్డ ఇద్దరు సైనికులను హుటా హుటినా ఆస్పత్రికి తరలించారు. చేతక్ హెలికాప్టర్ కుప్పకూలిన ఘటనలో నేవీ అధికారి యోగేంద్ర సింగ్ మృతి చెందినట్లుగా తెలిసింది. సౌత్ నేవల్ కమాండ్ హెడ్ క్వార్టర్స్‌లోని ఐఎన్ఎస్ గరుడ రన్‌వేపై రన్‌వేపై ఉండగా హెలికాప్టర్ రోటర్ బ్లేడ్‌లు తగలడంతో నౌకాదళ అధికారి ఘోరమైన ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ పైలట్‌తో సహా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని, వారు ప్రస్తుతం నౌకాదళ ప్రధాన కార్యాలయంలో ఉన్న సంజీవని ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారని ప్రాథమిక నివేదికలు సూచించాయి. జరిగిన ప్రమాదాన్ని ధృవీకరిస్తూ, ఇండియన్ నేవీ అధికార ప్రతినిధి ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు.

# నరునికి నరుడే శత్రువు

శాస్త్ర సాంకేతిక రంగములోనే
విజయ ఢంకా మ్రోగిస్తున్న నరుడు
రోదసీ స్వైర విహారములోనే
ముందుకు దూసుకెళ్తున్న నరుడు
పరిశోధనా రంగంలో ఆరితేరిన నరుడు
సామాజిక సమానత్వంలోనే కుదేలు..!
ఎందుకీ అసమానత అన్యాయము...?

ఎక్కడో లెక్క బలంగానే తప్పుతుంది
పౌరసమాజములో నరునికి నరుడే
బలమైన శత్రువు ఎందుకనీ
ఉన్నవాళ్ళకు లేని వాళ్ళకు
పండితులకు పామరులకు
బలవంతులకు బలహీనులకు మధ్య
పెరిగిపోతున్న అంతరాల బంధాలు

దేశ విదేశాల సరిహద్దుల గొడవులు
విద్యావైద్యంలో వ్యక్తిగత భేదాలు
భాషా ప్రయుక్త రాష్ట్రాల విభేదాలు
కులమతాల కుంపటి రాజకీయాలు
పరమతాలపై పగలూ ప్రతీకారాలు
నరునికి నరుడే బలమైన శత్రువూ..!

ఎవరు దిగివచ్చారు ఆ దివి నుండి..?
ఎవరు ముల్లెతెచ్చారు ఆకాశం నుండి
పోయేటప్పుడు ఏమి పట్టుకుపోతారు
ముడికట్టు మొలత్రాడును తెంచేస్తారు
తంగేడు చెట్టుకు నీచంగా తగిలేస్తారు
ఐదడుగుల నేలకూడా శాశ్వతం కాదు
తరువాతి తరము మిమ్ము తోడేస్తుంది

అందరికీ తెలుసు దృతరాష్ట్రుని జీవనం
ఆస్తులు అంతస్తులు సజీవ సమాధులు
అరిచేతి అడ్డుపెట్టి సూర్యకాంతి ఆపలేరు
సెలయేరు ఎటో నీరు అటే ప్రవహిస్తుంది
ఆనకట్టలు చెరువు గుంటలు ఉపశమనం
మేఘుడు గర్జిస్తే ప్రకృతీ ప్రజలు వినాశనం
మూర?త్వము చాదస్తము భూస్థాపితమే
అందరూ కలిసి జీవించండి సుఖాంతంగా

నరుడా..! నేడు మానవత్వం లోపిస్తుంది
సమానత్వం కులగోడల్లో నలిగిపోతుంది
సమతామమతలు కనుమరుగవుతున్నవి
ఈ సృష్టిలో ఏ జీవకోటికిలేని కఠినత్వము
మానవ జాతినే ఎందుకు పట్టి పీడిస్తోంది
రెండు మనసుల మమేకం వైరుధ్యసమాప్తం

డా"జోగు కృష్ణయ్య రంగారెడ్డి జిల్లా



# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వేంకటేశ్వరస్వామిని మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, అమర్నాథ్ రెడ్డి దర్శించుకున్నారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఎటువంటి ఘర్షణలు లేకుండా శాంతియుతంగా, నిజాయితీగా జరగాలని శ్రీవారిని గతంలో కోరుకున్నట్లు గవర్నర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఆ దేవ దేవుడిని ప్రజలు ఎలా అయినా ప్రార్థించవచ్చని, ఆ స్వేచ్ఛ భగవంతుడు మనందరికీ ఇచ్చారని ఆయన అన్నారు. మహిళలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే నేరాలు చేయాలనుకునే వారి వెన్నులో వణుకు పుడుతుందని ఆయన చెప్పారు. తప్పు ఎవరు చేసినా కఠిన శిక్షలు విధిస్తేనే ఆడవారికి నిజమైన రక్షణ



కల్పించిన వాళ్లమవుతామని గవర్నర్ చెప్పుకొచ్చారు. మరోవైపు జనవరి 10 నుంచి 19 వరకూ వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 6 నుంచి 10 గంటల వరకూ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించనున్నారు. ఆ తర్వాత భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. కోయిల్ ఆళ్వార్ నేపథ్యంలో 7వ తేదీన వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ ప్రకటించింది. దీంతో 6వ తేదీన ఎలాంటి సిఫారసు లేఖలను తీసుకోమని ఆలయ అధికారులు తెలిపారు.

# కామారెడ్డి జిల్లాలో కలకలం

-ముగ్గురు పోలీస్ సిబ్బంది అనుమానాస్పద మృతి
-చెరువులో మృదేహాల గుర్తింపు..ముమ్మర దర్యాప్తు



**కామారెడ్డి,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ముగ్గురు సిబ్బంది అదృశ్యం కాగా ఇద్దరు చెరువులో విగతజీవులుగా కనిపించారు. ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత ఎస్సై మృతదేహం లభ్యమైంది. గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి.? అసలేం జరిగింది.? అనే దానిపై ఆరా తీస్తున్నారు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు. అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్ఛాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

# ఖరీదైన కారుకు మంటలు

-45 నిమిషాలు శ్రమించి మంటలు ఆర్పివేసిన సిబ్బంది



**ముంబై,**
మహారాష్ట్ర ముంబైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోస్టల్ రోడ్‌లో కోట్ల ఖరీదైన లగ్జరీ లాంబోర్గినీ కారు మంటల్లో చిక్కుకుంది. బుధవారం రాత్రి 10:20 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని దాదాపు 45 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. గుజరాత్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఆరెంజ్ కలర్ కారు క్యాబిన్‌లో మంటలు వస్తున్న వీడియోను వ్యాపార దిగ్గజం గౌతమ్ సింఘానియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ కారు ఖరీదు రూ.9 కోట్లు అని సమాచారం.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

(మొదటి తరువాయి)

**భారత ఆర్థిక రంగానికి మార్గదర్శి**
1932 సెప్టెంబర్ 26న పంజాబ్‌లో జన్మించిన మన్మోహన్ సింగ్ భారత రాజకీయ, ఆర్థిక చరిత్రలో ఓ ప్రత్యేక అధ్యాయంగా నిలిచారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన ఆయన, ఆర్థిక సంస్కరణలు, సమగ్ర పాలనకు మార్గనిర్దేశకుడిగా నిలిచారు.

**విద్య, వృత్తి, ఆర్థిక నిపుణత్వం**
విద్య: కేమ్‌బ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో డిగ్రీ, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్.
ప్రారంభ ఉద్యోగం: 1966లో జెనీవాలో యునైటెడ్ నేషన్స్ ట్రేడ్ అండ్ డెవలప్మెంట్ సంస్థలో ఆర్థిక నిపుణుడిగా సేవల ప్రారంభం.
ఆ తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్, పిఎంఎల్ఐసీ డైరెక్టర్, ప్రణాళికా కమిషన్ ఉపాధ్యక్షుడుగా అనేక కీలక పదవులు చేపట్టారు.

**ఆర్థిక మంత్రి నుంచి ప్రధానమంత్రిగా**
1991లో దేశ ఆర్థిక సంక్షోభం సమయంలో పీవీ నరసింహారావు ఆయన్ను ఆర్థిక మంత్రిగా నియమించారు. ఈ సమయంలో ఆయన తీసుకున్న లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ నిర్ణయాలు భారత ఆర్థిక **వ్యవస్థకు కొత్త శక్తిని ఇచ్చాయి.**
1991-1996 వరకు పీవీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఆయన, భారత ఆర్థిక సంస్కరణలకు మూలపాత్రుడిగా గుర్తింపు పొందారు.
2004లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో దేశ 14వ



ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

**ప్రధానమంత్రిగా 10 ఏళ్ల సేవలు**
-2004-2014 మధ్య తన పదవీకాలంలో ఆర్థిక పురోగతి, విదేశాంగ సంబంధాలు, సామాజిక సంక్షేమ పథకాలను అమలు చేశారు.
-కార్పొరేట్ రంగాభివృద్ధి, అణుఎంధన ఒప్పందాలు, విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో ఆయన కృషి స్మరణీయంగా నిలిచాయి.
-ఆయన పాలనలో దేశంలో పేదరిక నిర్మూలనకు ఎనుమిటి పథకాలు ప్రారంభమయ్యాయి.

**రాజ్యసభ ప్రస్థానం**
-1991 అక్టోబర్‌లో తొలిసారి రాజ్యసభలో అడుగు పెట్టిన ఆయన, ఆ తర్వాత అస్సాం నుంచి ఐదు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు.

**వ్యక్తిత్వం, వేదికపై నిశ్శబ్దం**
"నిశ్శబ్ద రాజకీయవేత్త"లిగా గుర్తింపు పొందిన మన్మోహన్ సింగ్, ఎలాంటి వివాదాలకు దూరంగా, దేశానికి సేవ చేయడంలో ముందుండారు. పాకెట్‌లో ఎప్పుడూ ఆర్థిక అంచనాలు, గణాంకాలతో నిండిన నోట్‌బుక్ మోసే మన్మోహన్ సింగ్ మేధావితనానికి, నిబద్ధతకు గుర్తుగా నిలిచారు.

**భారతదేశానికి తీరని లోటు**
ఆయన మరణంతో దేశం గొప్ప ఆర్థికవేత్తను, సమర్థ రాజనీతిజ్ఞుడిని కోల్పోయింది. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సహా అనేక మంది నేతలు మన్మోహన్ సింగ్ మృతిపై సంతాపం వ్యక్తం చేశారు.
"ఆర్థిక సంస్కరణల కార్డు, భారత ఆర్థిక వ్యవస్థ పునాదులను బలపరిచిన వ్యక్తి మన్మోహన్ సింగ్. ఆయన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి" అని నేతలు కొనియాడారు.